



వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 227
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
జూన్ 09, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

# దోపిడీకి.. వేళాయే



- ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- భ్రష్టు పట్టిన విద్యాశాఖ
- ఫీజుల నియంత్రణపై కానరాని చర్యలు
- భారంగా మారుతున్న చదువులు
- సదుపాయాలు అంతంతే
- 12 నుంచి పాఠశాలల పునఃప్రారంభం

వివరాలు 2లో..

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ఈ నెల 12 నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ దోపిడీకి పథకాలు రచిస్తున్నాయి. తమ పిల్లల ఉన్నత చదువులకోసం తల్లిదండ్రులు ఎంతైనా ఖర్చు చేస్తారన్న బలహీనతను ఆసరాగా తీసుకొని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఇంతకాలం పట్టణాలకే పరిమితమైన దోపిడీ ఇప్పుడు పల్లెల్లోనూ విస్తరించింది. పాఠశాలల్లో కనీస వసతులు లేకున్నా విద్యాశాఖ అధికారులు కండ్లు మూసుకొని అనుమతులు మంజూరు చేయడం కార్పొరేట్ పాఠశాలలకు కలిసి వస్తోంది. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉన్నప్పటికీ వారు ఏసీ గదులను విడిచి బయటకు రావడం లేదు. వారు అడిగినంత ముట్టచెబితే చాలు అపార్ట్ మెంట్లలో కూడా పాఠశాలలకు అనుమతులు మంజూరు చేస్తూ విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలంటే ముందుగా జిల్లా విద్యాశాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. అక్కడినుంచే మార్పు రావాలని అప్పుడే పేదవారికి కూడా మెరుగైన విద్య లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి





8లో..

## ఆపరేషన్ కగార్ ఆపేయాలి

- విప్లవకారులతో కేంద్రం చర్చలు జరపాలి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



2లో..

## సీకేఎంలో కలెక్టర్ సత్యశారద తనిఖీ

- ప్రసూతి సేవలపై ఆరా
- మెనూ పాటించాలంటూ ఆదేశం
- పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలంటూ హుకుం



## డిప్యూటీ స్పీకర్‌గా రాంచంద్రు నాయక్

### సీఎంను ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ దంపతులు

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ ను శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ప్రకటించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో సహధర్మచారిని డాక్టర్ ప్రమీలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. సామజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని సీఎం మరోమారు నిరుపించారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాంచంద్రు నాయక్ అభినందనలు తెలియజేశారు. –వరంగల్ వాయిస్, డోర్నకల్

# దోపిడీకి వేళాయే..




- ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- భ్రష్టు పట్టిన విద్యాశాఖ
- ఫీజుల నియంత్రణపై కానరాని చర్యలు
- భారంగా మారుతున్న చదువులు
- సదుపాయాలు అంతంతే
- 12 నుంచి పాఠశాలల పునఃప్రారంభం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఫీజుల పేరిట దోపిడీకి తెరతీస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం విద్యాశాఖ పటిష్ఠంగా లేకపోవడమే అన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగణం, ఫిట్‌నెస్ ఉన్న బస్సులు, ఫైర్ సేఫ్టీ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎక్కువ శాతం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధనలేవీ పాటించడంలేదు. తొంభై శాతం పాఠశాలలకు క్రీడా ప్రాంగణాలే లేవంటే అతిశయోక్తి కాదేమో. అయినప్పటికీ యథేచ్ఛగా విద్యాశాఖ అధికారులు అనుమతులు మంజూరు చేయడం.. ప్రైవేట్ యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా నిర్వహించడం సర్వసాధారణంగా మారింది.

### పర్యవేక్షణ కరువు..

ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేయాల్సి ఉన్నప్పటికీ ఎక్కడ కూడా వారు పాటించిన దాఖలాలు లేవు. తనిఖీల్లో భాగంగా క్రీడా ప్రాంగణాలు లేని పాఠశాలలు, గుర్తింపు లేని విద్యాసంస్థలపై డీఈఓకు నివేదికను అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియ తూతూ మంత్రంగా సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో అనుమతి లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో ఏ అధికారి స్పష్టంగా చెప్పలేకపోతున్నారంటే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రతి ఏడాది జూన్‌లో అనుమతి లేని పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత జూలై, ఆగస్టు నెలల్లో స్పందిస్తుంటారన్న విమర్శలు ఉన్నాయి.

### ఫీజుల దోపిడీ..

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మాత్రం మార్పులు కానరావడం లేదు. అధికారంలో ఎవరు ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పొరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన కేజీ టూ పీజీ ఉచిత విద్య పట్టాలెక్కనేలేదు. విద్యారంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. సామాన్యుడి నుంచి, రాజకీయ నాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలంటూ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటనలు చేసినా కార్యరూపంలోకి తేవడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదంటూ ప్రకటించారు. ఇలా కబుర్లు చెప్పారు తప్ప వాటిని కార్యరూపంలోకి మాత్రం తేలేకపోయారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కేజీ నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినా కార్యరూపం దాల్చడం లేదు.

### మామూళ్లు ఇస్తే చాలు..

నిబంధనలు.. ప్రమాణాలు తూచ్.. వాళ్లు అడిగినంత ఇస్తే మనం ఇంటికాడ కూర్చున్నా విద్యాశాఖ అధికారులే ఇంటికి వచ్చి అనుమతి పత్రాలు ఇచ్చి పోతారన్న ప్రచారం సాగుతోంది. పాఠశాలలో కనీస సదుపాయాలు ఉన్నాయా, క్రీడా ప్రాంగణం ఉంది, అర్హత కలిగిన స్టాఫ్ ఉందా ఇలా ఏ ఒక్కదానితో విద్యాశాఖ అధికారులకు పనిలేదు. నువ్వు ఎంత ఇస్తున్నావన్నదే ప్రామాణికంగా మారింది. ఎంత ఎక్కువ ఇస్తే అంత త్వరగా అనుమతి పత్రాలు నీ చేతిలో పడతాయి. ఇది విద్యాశాఖ పనితీరు.

### తీరు మారాలి..

అయితే విద్యాశాఖలో పనిచేస్తున్న అధికారుల తీరు మారనంత కాలం విద్యా దోపిడీకి అడ్డుకట్ట వేయలేమన్న ప్రచారం సాగుతోంది. విద్యా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులే ఆ శాఖను భ్రష్టు పట్టిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రతి నెల లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా మామూళ్లను మాత్రం మరువడంలేదు. విద్యాశాఖ అధికారులు కక్కుర్తిని ఆసరాగా తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల భవన నిర్మాణం నుంచి మొదలుకొని ఫీజుల వసూళ్ల వరకు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా బోధన అందించాల్సి ఉన్నప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. నూతన పాఠశాలలు మాత్రం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి విద్యాశాఖనుంచే ప్రక్షాళన మొదలు పెట్టాలని విద్యార్థి సంఘ ప్రతినిధులు భావిస్తున్నారు. అప్పుడే నిరుపేదలకు సైతం నాణ్యమైన విద్య అందుతుందంటున్నారు. ఆ దిశగా జిల్లా ఉన్నతాధికారులు అడుగులు వేయాలంటున్నారు.



# సీకేఎంలో కలెక్టర్ సత్య శారద తనిఖీ

- ప్రసూతి సేవలపై ఆరా
- మెనూ పాటించాలంటూ ఆదేశం
- పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలంటూ హుకుం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణిలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. వరంగల్ లోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్, పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపీ, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణిలు, బాలింతలు, నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణిలు, బాలింతలకు అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్లంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించక పోవడంపై వార్డు ఇంచార్జి, స్టాఫ్ నర్స్, ఇంచార్జి డైటీషియన్, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన వారందరికీ మెమో జారీ చేయాలని ఆర్ఎంఓను ఆదేశించారు. అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలన్నారు. ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ఎంఓలు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వరూప, డాక్టర్ సృజన, కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- సోలార్ విద్యుత్ ప్లాంట్ కు భూములు గుర్తించాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- బడి బాట, ఇందిర మహిళా శక్తిపై వీడియో కాన్ఫరెన్స్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. సోమవారం సీఎస్ కె.రామకృష్ణా రావుతో కలిసి హైదరాబాద్ నుంచి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటుతో 10 కుటుంబాలు బాగు పడతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీకి అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలన్నారు. వీటిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జడ్పీసీఓ రాంరెడ్డి, డీఆర్ డీఓ కౌసల్యాదేవి, డీడబ్ల్యుఓ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జూన్ 09, 2025

# రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మానుకోట జిల్లా బయ్యారం, గార్ల, డోర్నకల్ మండలలోని కొత్తపేట, ముల్కనూరు, గొల్లచర్లలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో మార్గాలు ఉన్నాయని తెలిపారు. సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామాలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమాచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కలెక్టర్ వెంట స్థానిక తాహసీల్దార్లు, నాగరాజు, ఇమ్మానియేల్, శారద తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా బడిబాట గ్రామసభ



**వరంగల్ వాయిస్, వరంగల్:** నగరంలోని 26వ డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లక్ష్మీపురం ఆవరణలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 26వ డివిజన్ కార్పొరేటర్ బాల్నే సురేష్, ఎంఈఓ గంప అశోక్ కుమార్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు, రాగి జావా వంటివి అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఎంఈఓ గంప అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే తల్లిదండ్రులకు సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. అంతేకాక, ఈ పాఠశాలల్లో చదువుతో పాటు పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు జీ.లక్ష్మయ్య, ఎస్.బాలావర్ధి రాజు, ఏఏపీసీ చైర్‌పర్సన్లు చింతల సరోజన, మట్టేవాడ పద్మావతి, ఆర్పీ పద్మశ్రీ, రాణి రమ, జన్ను జీవన్ కుమార్, ఉపాధ్యాయులు బక్కి వీర సాయి ప్రసాద్, గులాబ్ సింగ్ మధుకర్, రాజ్యలక్ష్మి, శారద, జ్యోతి, పాష, శ్రీవాణి, రవి, కే.జ్యోతి, గుండు సురేష్, మెప్మా సిబ్బంది, ఎండీఎం వర్కర్స్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

**● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**




**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025 కార్యక్రమానికి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో ఉన్నతమైన విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావా, యూనిఫార్మ్స్ అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారానే మంచి నాణ్యమైన విద్యా అందుతుందన్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. తదుపరి సంగెం మండలం బిక్కోజి నాయక్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



**వరంగల్ వాయిస్, జనగామ:** హిందూ సామ్రాజ్య నిర్మాణకర్తగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలుస్తారని, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానికి హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీక అని మోహనకృష్ణ భార్గవ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కూడలిలోని శివాజీ చౌక్ వద్దగల శివాజీ విగ్రహం వద్ద హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వీర శివాజీ, భారత్ మాతాకీ జై అంటూ హిందూ ఏకతా నినాదాలు చేశారు. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు పాశం శ్రీశైలం, సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, రాఖేష్, మాస రాజు, అంబటి బాలరాజు, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి రోజున శివాజీ మహారాజ్ క్షత్రియులందరికీ అధిపతిగా, హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తగా, సనాతన ధర్మ పరిరక్షకుడిగా, ఛత్రపతిగా బిరుదాంకితుడై పట్టాభిషిక్తుడు అయ్యారని. నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం ఈ తిథిని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కిరాతక పాశ్చాత్య పాలకుల నుండి విముక్తికి, మన దేశం, స్వరాజ్యం, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానానికి సంకేతమని, హిందువుల సంఘటిత శక్తికి, చైతన్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుందని అన్నారు. పాశం శ్రీశైలం మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటికి హిందువుల ఉనికికి కారణమని, ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువులకు నిత్యస్మరణీయుడని, హిందూ సామ్రాజ్య నిర్మాణంలో ఆయన కృషిని కొనియాడారు. వారి స్ఫూర్తిగా హిందూ సమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి

**డోర్నకల్ తహసీల్దార్ ఇమ్మానియల్**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యా, భోజనం, వసతులు అందుకోవాలని డోర్నకల్ తహసీల్దార్ ఇమ్మానియల్ సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల నిర్వహించిన ప్రచారంలో ఎమ్మార్వో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్టాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు, ఆటలు, ల్యాబ్ సౌకర్యం, రుచికర ఉదయం మద్యాహ్నం రుచికర భోజనం, మౌలిక వసతులతో ఉంటాయని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అధిక ఫీజులు చెల్లించి ఇతర పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి అర్ధిక ఇబ్బందులకు గురయ్యే కంటే ప్రభుత్వ స్కూల్ లో చేర్పించి ప్రభుత్వ లబ్ది పొందాలని సూచించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం బండి నర్సింహా రావు, ఉపాధ్యాయులు దమయంతి, కలపాల అనిత, వసంత రాణి, పీడి రవి, ఆర్ఐ యాసిన్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు



**వరంగల్ వాయిస్, దామెర:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పులుకుర్తి గ్రామంలో లబ్ధిదారుల భూముల్లో ముగ్గులు వేసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ ఎన్.వెంకటేష్, హౌసింగ్ ఏఈ పి.ఆకాంక్ష, గ్రామ కార్యదర్శి ఎ.శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి.వెంకటేశ్వర్లు, డి.సారంగపాణి, ఎం.కిరణ్ కుమార్, జి.సునీత ఆదామ్, ఎం.మమత రాజు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.వేణుగోపాల్, ఎస్సీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఏ.రాంబాబు, ఏ.రాజు, జి.సుగుణాకర్, ఎస్.సీతయ్య, కారోబార్ ఆనంద్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెంకటేష్ కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, గణపురం :** ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన పసునూటి వెంకటేష్ కుటుంబానికి కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వెంకటేష్ దశదినకర్మకు రూ.5వేలతో ఒక క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీలో పనిచేసిన వెంకటేష్ ను గుర్తు చేసుకుంటూ కమిటీ సభ్యులు సంయుక్తంగా బియ్యాన్ని అందజేశారు.

# మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పేర్ని ఉషా రవి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చెందిన పేర్ని ఉషా రవిని నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు జిల్లా అధ్యక్షురాలు బడికే శోభ ఆమెను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా ఉష విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలపేతం చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. తనపై నమ్మకంతో మళ్లీ అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా కమిటీ కాంగ్రెస్ నేతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జూన్ 09, 2025

# ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 31 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 21, భూ సమస్యలు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 06 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ స్థాపించిన భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కాశిబుగ్గలోని ప్రభుత్వ భావి సమీపంలో ఉచిత వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల రోగభాగం అధికంగా ఉండే అవకాశముందని తెలిపారు. ప్రజలంతా వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, బయట తినుబండారాలను విరమించాలని సూచించారు. రోజుకు నాలుగు సార్లు తక్కువ పరిమాణంలో వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిబిరంలో దాదాపు 50మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత మందుల పంపిణీ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, రిటైర్డ్ ఎంపీడీవో విద్యాసాగర్, కృష్ణశాస్త్రి అయ్యగారు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు శ్రేణులు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ నడికూడ మండల ఉపాధ్యక్షుడు మూల తిరుపతిరెడ్డి అన్నారు. 11ఏళ్ల మోడీ పాలనలో సాధించిన విజయాలను గురించి రాయపర్తి గ్రామంలో కార్యకర్తలకు వివరించారు. అనంతరం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సమర్ధవంతమైన మోడీ నాయకత్వంలోనే ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, బీజేపీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి అల్లం వజ్రం, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, మోత్కూరు శంకరయ్య, మారం రాజిరెడ్డి, అల్లే రఘుపతి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి

## ■ జస్టిస్ చంద్రకుమార్




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసకులుగా విచ్చేసినటు జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన రెండవసారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే నరేంద్ర మోడీ విద్యారంగంలో కేంద్రీకరణ కార్పొరేటీకరణ, కషాయీకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో భాగంగా ఈ మధ్యకాలంలో ఎన్ టీఏ లాంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదముద్ర వేసి పేపర్ లీకేజీ కావడం, అమ్ముకోవడానికి ప్రోత్సహించడం వలన నీటి పరీక్ష రాసిన 24లక్షలకు పైగా విద్యార్థులకు అన్యాయం చేశారని వారన్నారు. నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాలు లీకేజ్ అరికట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. 2014 కేంద్ర బడ్జెట్ లో విద్యకు 6శాతం నిధులు కేటాయిస్తే 2024 వరకు 2.5 శాతానికి తగ్గింది. పాఠ్యాంశాల నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పిరయాడిక్ టేబుల్స్ ని తీసివేయడం, మొగలుల చరిత్రను తొలగించడం లాంటి చర్యలు శాస్త్రీయ దృక్పథాన్ని హేతుబద్ధతను తుదముట్టించడం జరుగుతున్నది. పాఠశాల విద్య పై 5+3+3+4 పద్ధతిలో వ్యవస్థీకరించి పార్టీ ప్రణాళికలను పాఠశాల విద్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి దుష్పరినామాలకు దారి తీసిన నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బీజేపీ వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ, విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది. కాబట్టి, బీజేపీ మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాపాలన పేరు మీద గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగిస్తుంది. తన మేనిఫెస్టోలో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్ లో 15శాతం నిధులు కేటాయిస్తానని చెప్పి 7.3శాతం మాత్రమే కేటాయించడం సిగ్గు చేటన్నారు. ఈ అభ్యాసన సంక్షోభం నుంచి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకు రాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన అనాలోచిత చర్యలు చేపడుతుంది. సుమారు 30వేల పాఠశాలలను అభివృద్ధి చేసే బదులు బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అనీ, ప్రభుత్వ రంగంలో ఉన్న 17యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యూనివర్సిటీ అనీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది. కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస సావిత్రి, ఏఐఎఫ్ డీఎస్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు టింకటి కుమార్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్, మార్త నాగరాజ్, పోలబోయిన రాజు , సాయిరాం రెడ్డి, జవాజి శ్రీజిత్, అరుణ్, వేణు తదితరు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ➲ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సోమవారం ప్రధానోపాధ్యాయురాలు ఆర్.మాధవి అధ్యక్షతన గ్రామసభ రూపంలో నిర్వహించబడింది. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఆర్. మాధవి ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉన్నత స్థానాల్లో రాణించగలరు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, బట్టలు, భోజన సౌకర్యాలు అందజేస్తోంది ప్రభుత్వం," అని తెలిపారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు విశేష విద్యా శిక్షణ పొందినవారై, విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తూ పాఠశాలకు మంచి ఫలితాలను తీసుకురావడంలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నైపుణ్యంతోనే విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ రాణిస్తున్నారని అభిప్రాయపడ్డారు. అయితే, పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్ల కొరత సమస్యగా ఉందని గుర్తించి, దీనిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఏపీఓ సుభాష్, షీ టీం సీఐ సుజాత, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం జయప్రకాశ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అక్తర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు మాధవి, రమాదేవి, సీఓ సునీత, రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, జనగామ:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు వివిధ సమస్యల గురించి వినతులు ఇచ్చేందుకు వచ్చిన వారి నుంచి వివరాలను తెలుసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (64) ఆర్జీలను వారు స్వీకరించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సీఎం ప్రజావాణి అర్జీలను, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా రేషన్ కార్డుదారులకు జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించి (జూన్, జులై, ఆగస్టు) రేషన్ బియ్యం సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, ఈ మూడు నెలల రేషన్ బియ్యం ఈ నెల 30 వరకు ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి, రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ ప్రజావాణిలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీసీఎస్ఓ సరస్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం

- పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు, పదవులు
- పార్టీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే పక్కకు తప్పించడమే
- డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించేందుకు పూర్తి స్థాయి ప్రక్షాళన అవసరమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, "రానున్న రోజుల్లో పార్టీ కోసం నిజంగా కష్టపడిన వారికే బాధ్యతలు, పదవులు లభిస్తాయి. నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారిని ప్రోత్సహించడమే నా ప్రధాన లక్ష్యం. వారికోసం భారీగా బహుమతులు కూడా ప్రకటిస్తాను," అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణను పాటించడమే ముఖ్యమని స్పష్టం చేసిన ఆయన, వ్యతిరేక స్వరాలు వినిపిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. "ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం లభించాల్సిందే. అయితే, పదవుల్లో ఉన్నప్పటికీ కార్యకలాపాల్లో ఆసక్తి చూపని వారిని పక్కకు తప్పించడం తప్పదని" స్పష్టంగా చెప్పారు. తనపై వ్యక్తిగతంగా నష్టం చేసిన వారిని పరిగణనలోకి తీసుకోనన్న ఆయన, పార్టీకి నష్టం కలిగించే చర్యలను మాత్రం ఏ మాత్రం ఉపేక్షించబోనని హెచ్చరించారు. 10 ఏళ్లలో ఎన్నో కష్ట నష్టాలకు,అక్రమ కేసులకు ఒరుచుకొని నిలబడినామని నాయకులు కాస్త ఓపిక పడితే పదవులు వస్తాయని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో పీసీసీ సభ్యులు,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, డివిజన్ అధ్యక్షులు బూత్ స్థాయి కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** మండల కేంద్రంతో పాటు గూడూరు గ్రామంలో 50, మర్రిపల్లి గూడెంలో 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రారంభించినప్పటికీ, ఎనిమిదేళ్లుగా ఇవి పూర్తి కాకుండా మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. ఇందులో 30 గృహాలు మీడియా మిత్రులకు కేటాయించబడ్డాయి. ఇప్పుడు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓడితల ప్రణవ్ బాబు చొరవతో, ఇల్లు లేని పేదల కోసం ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించబడింది. ఈ దిశగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జిల్లా కలెక్టర్‌తో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చర్చలు జరిపారు. ఈ క్రమంలో సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను చైర్‌పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు కలిసి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు. అతి త్వరలో ఈ పనులు పూర్తయ్యి, అర్హులైన పేదలకి డబుల్ బెడ్ రూమ్ గృహాలు అందించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంభంపాటి ప్రసాద్, గూడెపు మొగులయ్య, కూచన నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కాశిబుగ్గ నగర్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని "హిందూ సామ్రాజ్య దినోత్సవం"గా జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దేశంలో హిందువులు గత 800 సంవత్సరాల పాటు విదేశీ, విధర్మ సంస్కృతుల దాడులకు లోనై, స్వతంత్రాన్ని కోల్పోయి బానిసత్వ జీవితాన్ని జీవించాల్సి వచ్చింది. ఈ కాలంలో దేవాలయాలు ధ్వంసమయ్యాయి, గ్రామాలు నాశనం అయ్యాయి, కళలు, వృత్తులు కనుమరుగయ్యాయి. హిందువులు నిరుత్సాహంగా, నిరాశగా జీవిస్తూ, కొంత ధనం లేదా పదవుల కోసం తమ స్త్రీలను కూడా విక్రయిస్తూ విదేశీ శక్తులకు బలం చేకూర్చిన సందర్భంలో, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కాశిబుగ్గ నగర సంఘచాలక్ చామర్తి ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది మరియు ముఖ్య వక్త జూలపల్లి కరుణాకర్, వికాస్ కాలేజ్ డైరెక్టర్, నగర కార్యవాహ తౌటం తిరుమల్ పాల్గొన్నారు. అలాగే నగర కార్యకర్తలుగా కిరణ్, హరీష్, రాహుల్, శివకుమార్, సుమన్ పటేల్, సంపత్, ఉదయ్ తదితర స్వయంసేవకులు కూడా హాజరయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబాల రాజు-స్వప్న



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన గాజుల విజయ-దావీదు దంపతుల ప్రథమ పుత్రుడు సురేష్-లావణ్యల వివాహ మహోత్సవం వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలోని పీఎస్ కే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు కుటుంబ సమేతంగా ఈ వేడకకు హాజరై నూతన వధూవరులైన సురేష్-లావణ్య దంపతులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** వరంగల్ కమిషనరేట్ సీపీ ఆదేశాల మేరకు, కరీమాబాద్ గౌత్ హై స్కూల్లో షీ టీమ్స్ మహిళా సీఐ కె.సుజాత ఆధ్వర్యంలో విద్యార్థినులు, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, షీ టీమ్స్ సేవలు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా సీఐ సుజాత మాట్లాడుతూ "షీ టీమ్స్" బలంగా పనిచేస్తున్నదని, మహిళల భద్రత, యువత భవిష్యత్తు దృష్ట్యా అందరూ సైబర్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్‌లను క్లిక్ చేయొద్దని, వ్యక్తిగత వివరాలు నమోదు చేయకూడదని సూచించారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే వేధింపులపై 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా మహిళలను లేదా యువతిని వేధిస్తే, షీ టీమ్స్ నెంబరు 8712685142 కు సమాచారం ఇవ్వవచ్చు అని, సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని హామీ ఇచ్చారు. స్కూల్ హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. సోమవారం నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేస్తోందని, పేదలకు గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇందిరమ్మ ఇళ్లు ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తారని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పరకాల ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కుడ్ల మాలహాల్ రావు, పెద్దబోయిన రవీందర్ యాదవ్, పర్నెం మల్లారెడ్డి, నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య, చర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చాడ రవీందర్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు టీచర్ సాంబయ్య, సంతోష్ గౌడ్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** మున్సిపల్ శానిటేషన్ వర్కర్ ఎర్ర రాములు మృతి చెందగా సోమవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ ఎర్ర రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర రాములు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశానన్నారు. ఆయన ఆయనకు మున్సిపాలిటీ నుంచి రావాల్సిన ఈపీఎఫ్ అమౌంట్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా శానిటేషన్ వర్కర్ల ఇన్సూరెన్స్ సైతం అందరితో కట్టిచ్చే విధంగా ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకట్రాం నరసయ్య, శంకర్, ప్రసాద్, నరేష్, కరెంట్ సోమయ్య, వెంకన్న, శ్యామ్, యాకయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మార్గదర్శనంలో, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో 51మంది వ్యక్తులు పట్టుబడ్డారు. ఈ కేసులో పట్టుబడిన నిందితులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా,మాదాసి సురేష్ (29), బరుపతి ప్రసాద్ అనే ఇద్దరికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 49 మందికి కలిపి రూ.60,800 జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరిపై కోర్టు రూ.1,800 జరిమానాలు విధించింది. ఈ తనిఖీలను వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రామకృష్ణ నిర్వహించారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** జనగామ జిల్లాలో శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్ శర్మ, హరీష్ చౌదరి, క్యారలీన్, సలోనిలు సోమవారం స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకోగా తహసీల్దార్ ఎండీ మోసిన్ ముస్తాబా పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఆలయ ధర్మకర్త ఎల్బిబీ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్, ట్రైన్ ఎస్ఐ సోనీ, పోలీస్ సిబ్బంది, కొయ్యడ లక్ష్మి ప్రభాకర్, మాజీ సర్పంచులు కొయ్యడ మల్లేష్, ముప్పిడి శ్రీధర్, భాను సూర్య, భారత రమేష్ నాయక్, నాగభూషణం, దర్శన్ రవి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోట అభివృద్ధికి కృషి చేస్తాం

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** నగరంలోని 37వ డివిజన్ తూర్పు కోట ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, యాదవ వాడ సీసీరోడ్స్, సీసీ డ్రైన్స్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ముదిరాజ్ భవన్ (సంగరబోయిన ఇంద్రసేన స్మారక భవన్)కు 20 లక్షలతో పాటు మరో 20లక్షలు మంజూరు చేయించి పైన ఇంకో అంతస్తూ కట్టిస్తామని, పెరక కమ్యూనిటీ హల్ కు కూడా నిధులు మంజూరు చేస్తామని, రాబోయే కాలంలో తూర్పు కోట అభివృద్ధి కీ ప్రత్యేక నిధులతో సంపూర్ణ అభివృద్ధి కీ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ లతో పాటుకార్పొరేటర్స్, మాజీ కార్పొరేటర్స్, స్థానిక నాయకులు, ప్రజలు, అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకల్లో ఇమ్మానియేల్ రాజ్



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ కు చెందిన రాడపాక ఆరోగ్యం నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇమ్మానియేల్ రాజ్ కు ఆరోగ్యం శాలువాతో సన్మానించారు. వారి వెంట జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, మండల ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్, ధర్మసాగర్ మండల కార్యదర్శి భిక్షపతి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు దళారులకు నయా పైసా ఇవ్వొద్దు

## ➲ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం
## ➲ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారమవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. పేదవారి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కలిసి సుమారు 750 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ప్రారంభంలో ఎమ్మెల్యే నాగరాజును కమిషనర్, మేయర్ పుష్పగుచ్ఛంతో సత్కరించి, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 22,500 కోట్ల వ్యయంతో 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని, ఇందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి 175 కోట్లతో 3,500 ఇళ్లను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నాలుగు విడతల్లో జమ చేయనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా సాగిందని వివరించారు. నియోజకవర్గానికి 20,000 దరఖాస్తులు అందగా, 8,000 మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. మొదటి విడతలో అర్హత పొందని వారికి రెండో విడతలో అవకాశం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎవరైనా దీనికి సంబంధించి డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అవినీతి లేకుండా, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం, రైతులకు క్వింటాకు రూ.500 బోనస్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు. రాష్ట్రంపై 8 లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బాగా కొనసాగిస్తున్నామని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం దోచిన సొమ్మును సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇక మోసపోవడం లేదని హెచ్చరించారు. ఇకపై పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక పాలసీ రూపొందించి, కేవలం రవాణా ఖర్చుతో ప్రభుత్వమే ఇసుకను అందించనుంది. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే "డయల్ యువర్ ఎమ్మెల్యే: 8096107107" అనే నంబరుకు ఫోన్ చేయాలని, వెంటనే స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ డీఈ, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ రఫాయేలు సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట:** తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో నిర్వహించిన ఫాదర్ ఏటుకూరి రఫాయేల్ దశ దినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో జన్మించిన ఫాదర్ రఫాయేలు గారు జీవితాంతం ప్రజాసేవలో నిమగ్నమై పేదలకు సహాయం అందించారని, ఎంతోమంది ఆదరణ పొందిన వ్యక్తిగా గుర్తించారని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ" అనే తత్వంతో పని చేసిన ఫాదర్ రఫాయేలు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ అందజేత

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హనుమకొండలోని అడ్వకేట్స్ కాలనీకి చెందిన డి.రవీందర్ రెడ్డి అనే వ్యక్తి సోమవారం తన పని నిమిత్తం అడ్వకేట్స్ కాలనీ నుంచి సుబేదారి వైపు వెళ్తుండగా, మార్గమధ్యంలో తన ఐఫోన్‌ను ప్యాంట్ జేబులో నుంచి అప్రమత్తంగా జారవిడిచాడు. చాలాసేపు వెతికినప్పటికీ మొబైల్ కనిపించకపోవడంతో వెంటనే డయల్ 100 ద్వారా సుబేదారి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే స్పందించిన బ్లూ కొల్ట్స్ కానిస్టేబుల్ డి.అఖిల్, మహిళా హెడ్ కానిస్టేబుల్ అరుణ తక్షణమే చర్యలు తీసుకుని, కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఆ పోగొట్టుకున్న మొబైల్‌ను ట్రేస్ చేసి, బాధితుడు డి.రవీందర్ రెడ్డికి తిరిగి అప్పగించారు. పోలీసుల వేగవంతమైన స్పందన పట్ల రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ బడి–అమ్మ ఒడి లాంటిదే!

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట:** జూన్ 12న నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో, సోమవారం బోజేర్వు గ్రామంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సభలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని, గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాల యొక్క అవసరాన్ని చర్చించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మధ్య ఉన్న తేడాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలు తొలగించేందుకు ఉపాధ్యాయులు ముందుకు వచ్చి, "మా మీద నమ్మకం ఉంచండి. ఈ విద్యా సంవత్సరంలో మీ పిల్లలను మండలంలోనే ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతాం," అని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహంతో స్పందించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ సార్, ఉపాధ్యాయులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుసుమ సతీష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పెద్ద బోయిన ఎల్లయ్య, ఇట్టబోయిన రమేష్,



రుద్రారాపు రమేష్, నూకల కృష్ణ యాదవ్, యువత, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి, పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధునిక వసతులను వివరించారు. ప్రైవేట్ బడులకు ధీటుగా మా పాఠశాల ఉందని ప్రజలకు నొక్కి చెప్పారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



# నెట్టింట పాపులర్..

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పుడు ట్రెండిరగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పుడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.

## కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే..

యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టైజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను.





## రాజమౌళి మూవీలో విలన్ పాత్ర

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం.

## అఖిల్ వెడ్డింగ్ రిసెప్షన్


### రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు

అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్- జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు- రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.

## మణిరత్నంతో చేయాలని ఉంది..



తరచు వార్తలో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమీర్ ఖాన్ ఒకరు. హింది తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం.



# ఆపరేషన్ కగార్ ఆపేయాలి

- విప్లవకారులతో కేంద్రం చర్చలు జరపాలి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేసి, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలను జరపాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'శాంతి చర్చలు–విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ (మావోయిస్ట్) పార్టీ శాంతి చర్చల పేరిట పలు దఫాలుగా ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోవడంతో సమాజంలో ఉన్న ప్రజల పాత్రపై మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించాయి. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకుంటుందన్నారు. మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం సరికాదన్నారు. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలన్నారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతున్నాయన్నారు. కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తోందన్నారు. అలాగే వీసీకే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ తో ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్క, సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చార్వక, పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, టీఎస్ డీఎస్‌ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు శివ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఏఐడీఎస్ఓ కేయూ అధ్యక్షులు మధు, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాంలతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మీసాల ప్రకాశ్ జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు స్వగృహంలో మీసాల ప్రకాష్ ను శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. మీసాల ప్రకాష్ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 18వ డివిజన్ ప్రతాప్ నగర్ సమీపంలోని నిరుపేదలకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, నరేష్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరపాక డేవిడ్ రాజ్, ఐత సురేష్, బొక్క భాస్కర్, మడిపెల్లి అమృత రావు, తోడేటి జాన్, తుప్పుల వీరేశం, కొండమీది సదానందం, నాగరాజ్, శ్యామల, మార్కు, ఓడ పెల్లి రవి, భాస్కర్, సన్నీ, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో బడిబాట

**వరంగల్ వాయిస్, నల్లబెల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

### రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి..

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. కన్నారావుపేట, నందిగామలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు.స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎంఈఓ అనురాధ, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీఓ నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని నర్సింహుల పల్లిలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాల పేదింటి కలను నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ముస్కు కృష్ణ, ముస్కు రాజేందర్, ఉస్నగిరి శ్రీకాంత్, చంద్రమౌళి తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సత్కరించారు.



## ప్రజావాణికి 76 అర్జీలు

### స్వీకరించిన అదనపు కమిషనర్ జోనా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 76 వినతులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. వివిధ సమస్యలపై వచ్చిన వారి నుంచి అదనపు కమిషనర్ జోనా దరఖాస్తులను స్వీకరించారు. వాటి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విభాగంలో 17, టౌన్ ప్లానింగ్ విభాగంలో 39, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)కు 10, హెల్త్, సానిటేషన్ విభాగానికి ఆరు, తాగునీరు, విద్యుత్ సరఫరాపై నాలుగు వినతులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్, హెచ్ఓలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com